# మానవ వికాస వేదిక

# తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు

### నాస్తిక వెంకన్న & విక్రమ్ నాస్తిక్ స్మారక సభా ప్రాంగణం

### యూనివర్సిటీ ఆర్ట్స్& సైన్స్ కాలేజ్, సుబేదారి, హనుమకొండ

### 2022, జూన్, 11-12 తేదీలు

## 12-06-2022 న రాష్ట్ర సర్వ సభ్య సమావేశానికి సమర్పిస్తున్న

## కార్యదర్శి నివేదిక

**మానవ వికాస వేదిక సభ్యు లారా!మిత్రులారా !**

2004 సెప్టెంబర్ 12 న ఏర్పడిన మన సంస్థ ,ఈ 18 సంవత్సరాల కాలం లో మనస్థాయికి మించిన కొన్ని కార్యక్రమాలను కూడా చేయగలిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గా ఉన్నప్పుడు2005 లో హైదరాబాద్ లోను ,2008 లో గోదావరి ఖనిలోను,2010 లో రంగారెడ్డి జిల్లా బాటసింగారం లోనూ, 2013 లో హైదరాబాద్ లోను మహాసభలు జరుపుకున్నాం. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత,2015 లో హైదరాబాద్ లో మొదటి మహ సభను, 2017 లో సూర్యాపేట జిల్లా కోదాడ లో 2 వ మహాసభను,2019 లో కరీం నగర్ జిల్లా హుజురాబాద్ లో 3 వ మహసభను జరుపుకొని, ఇక్కడ, ఇప్పుడు 4 వమహాసభలు జరుపుకొంటున్నాం. ఒక మహాసభ నుంచి మరో మహాసభ వరకూ ఉన్న మధ్యకాలంలో,"మనం సంస్థ ద్వారా ఏమి చేశాం " అని సమీక్షించుకోవటానికి, ప్రతి మహాసభలోనూ కార్యదర్శి నివేదిక ద్వారా గుర్తుచేసుకుంటాం.ఆ పద్ధతిని అనుసరిస్తూ 2019 డిసెంబర్ తరువాత నుండి, 2022 మే నెలవరకు తెలంగాణ శాఖ జరిపిన కార్యక్రమాల నివేదికను ఇపుడు మీ ముందు ఉంచుతున్నాను.

**2019 డిసెంబర్ 31 వరకు**

1. 14,15-డిసెంబర్-2019 : హుజురాబాద్ లో 3 వ రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిగాయి. ఆ నాటి తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి ఈటెల రాజేందర్ తోసహా పలువురు వక్తలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.
2. 26-12-2019: ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ లో జరిగిన 'సూర్యగ్రహణ వీక్షణం- మూఢత్వం తొలగింపు' కార్యక్రమంలో మా. వి. వే. నేతలు ఎస్ . విక్రమ్, స్వరాజ్యలక్ష్మి, తుమ్మా భాస్కర్, పి. అనంత రామయ్య,బి. చెన్నకేశవులు,పాల్గొన్నారు
3. 26-12-2019: సూర్యాపేట జిల్లా,మఠంపల్లి లో సూర్యగ్రహణం సందర్భంగా, 500 మంది గ్రామీణులకు గ్రహణాన్ని చూపించటమే కాక, వారిలోని మూఢనమ్మకాల తొలగింపు ప్రచారాన్ని కూడా ,ఆ జిల్లా ప్రధాన కార్యదర్శి, గూడ నరసింహారావ్ జరిపారు.
4. 28-12-2019: వరంగల్ అర్బన్ జిల్లా, భీమదేవరపల్లి లోని ఒక కళాశాలలో NSS క్యాంప్ సమావేశంలో,ముఖ్య అతిథి గా రొంటాల బుచ్చయ్యవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యకుడు నాస్తిక వెంకన్న ప్రసంగం తోపాటు మంత్రాల మోసాలను తెలిపే మేజిక్ ను చేశారు. కళాకారులు శ్యామ్,బి. శేఖర్,డి. ప్రసాద్,సారంగపాణి,బి. చంద్రమౌళి ,సుప్రియ పాల్గొన్నారు.
5. 30-12-2019: మా. వి. వే. ప్రధానపాత్ర ధారిగా ఉన్న "మూఢ నమ్మకాల నిర్మూలనా సమితి "ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ లో 2000 మంది విద్యార్థులతో నిర్వహించిన బహిరంగసభలో,మన సంస్థ కేంద్ర అధ్యకుడు సాంబశివ రావు